## కాఫీ బ్రేక్ స్టోరీ

ఆ రోజు శనివారం వెంకటేశ్వరస్వామి భక్తులకు ఆ రోజు పుణ్యదినం. ఉపవాసాలు వుండి, కొబ్బరి కాయలు కొట్టి, దాన ధర్మాలు చేసి తమ భక్తి తత్పరతను, ధర్మ బుద్ధిని నిరూపించుకుంటారు భక్తులు.

ఉదయం నుండి అరుంధతి హడావుడి అంతా ఇంతా కాదు. క్రితం రోజే స్వీట్ హోమ్ నుండి తెప్పించిన లడ్డూలు, అరటిపండ్లు నౌకర్లచేత కారులో పెట్టిస్తున్నది.

కంచిపట్టుచీర కట్టుకుని నడినెత్తిన కొప్పు వేసుకుని పూలు పెట్టుకుని కారు డోర్ తెరుచుకుని వెనక సీట్లో కూర్చుంది అరుంధతి. "డ్రైవర్ పోనీ" అంది ఠీవిగా.

కారు ముందుకు కదిలి వేగం పుంజుకుంది.

ఐదు నిముషాల తర్వాత కారు పెట్రోల్ బంక్‌లో ఆగింది. హడావుడిగా ఎనిమిదేళ్ళ ఓ కుర్రాడు చేతిలో పాత బట్టతో పరుగెత్తుకుంటూ వచ్చి ఎవరూ చెప్పకుండానే కారు అద్దాలు తుడిచి "అమ్మా! ఏమన్నా డబ్బులియ్యరా?" అని అరుంధతి ముందు దీనంగా చెయ్యి చాచాడు.




"ఛీ! ఛీ! ఇదో వేషం" అని కసిరికొట్టింది అరుంధతి. ఆ పిల్లవాడు చిన్నబుచ్చుకుని నిరాశగా అవతలికి వెళ్ళిపోయాడు. కారు పెట్రోలు తీసుకుని ముందుకు కదిలింది. సిగ్నల్ దగ్గర కారు ఆగినప్పుడు చిరిగిన బట్టలు కట్టుకున్న ఓ స్త్రీ చంకన పిల్లాడ్ని వేసుకుని "అమ్మా! బీదోళ్ళం! దానం చెయ్యండమ్మా! ఆకలేస్తోంది!" అంది అరుంధతి వంక కారు అద్దంలో నుండి కనబడుతున్న అరటిగెల వంక ఆశగా చూస్తూ.

కారులోని తినే పదార్థాల వంక గుడ్లప్పగించుకుని అది అలా చూస్తుంటే చిర్రెత్తుకొచ్చింది అరుంధతికి.

"అలగా జనం! బొత్తిగా మేనర్స్ తెలీదు. అని తనలో తనే గొణుక్కుని "దున్నపోతులా వున్నావు. దేవుడిచ్చిన కాళ్ళు, చేతులు, కళ్ళు శుభ్రంగా వున్నాయి. పనిచేసుకుని బ్రతకరాదూ!" అంది కటువుగా. ఆ బిచ్చగత్తె సమాధానంగా ఏదో గొణిగింది. కారు ముందుకు కదలడంతో ఆమె మాటలు గాలిలో కలిసిపోయాయి.

వికలాంగుల శిక్షణా కేంద్రం ముందు ఆగింది కారు. అరుంధతిని చూస్తూనే అక్కడ లాన్‌లో పనిచేస్తున్న ఇద్దరు పనివాళ్ళు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఆమె చెప్పకుండానే అది తమకు అలవాటైన పని అన్నట్టు లడ్డూలు వున్న బుట్ట, అరటిగెల నెత్తిన ఎత్తుకుని లోపలికి వెళ్ళారు.

అరుంధతి తన స్వహస్తాలతో వికలాంగులైన పిల్లలందరికీ లడ్డూలు అరటిపళ్ళు పంచిపెట్టింది.

వాళ్ళు అవి తింటూ వుంటే అరుంధతికి ఎంతో తృప్తిగా అనిపించింది.

తను చేసుకుంటున్న పుణ్యం మరో మెట్టెక్కి స్వర్గ లోకానికి తనను చేరువ చేస్తున్నట్టు అనిపించింది.

ఒక వారం బ్లైండ్ స్కూలు నుండి

ఒక వారం వికలాంగుల శిక్షణా కేంద్రం నుండి

ఒక వారం అనాధ శరణాలయాన్నుండి

ఇలా అరుంధతి చేసుకుంటున్న పుణ్యం అంచలంచలుగా పెరిగిపోతూనే వున్నది.

* * *

ఆ రోజు వికలాంగుల దినోత్సవం.

పెద్ద విశాలమైన హోలులో సమావేశం వుంది.

వివిధ స్కూళ్ళ నుండి, శిక్షణా కేంద్రాల నుండి వచ్చిన కుంటి, గుడ్డి, చెవిటి ఇంకా మానసిక రోగులు అక్కడ సమావేశమయ్యారు.

స్టేజీ మీద కుర్చీలలో ఆసీనులై వున్నారు. ముఖ్య అతిథి అయిన శ్రీమతి అరుంధతితో పాటు మరికొందరు ప్రముఖులు అందరి ఉపన్యాసాలు ముగిసాయి.

సంఘ సేవిక అయిన అరుంధతి అంత వరకూ వక్తలు పొగిడిన పొగడ్తలతో ఊపిరాడక ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ కనిపించింది.

'అరుంధతి తన ఉపన్యాసంలో వికలాంగు లయిన విద్యార్థుల మీద బోలెడు సానుభూతి కురిపించింది.

'విధి వంచితలు, దురదృష్ట జాతకులు అయిన ఇలాంటి పిల్లల మీద మనం జాలి చూపించాలి. మనకున్న డబ్బును ఉపయోగించి ఇలాంటి పిల్లలకు సాయపడితే ఆ భగవంతుడు కూడా మెచ్చుకుంటాడు. కోటి పుణ్యక్షేత్రాలు దర్శించినా కోటి తీర్థాలలో గ్రుంకినా రాని పుణ్యం ఇలాంటి 'శక్తిహీనులై'న పిల్లలకు సహాయం చేయటంవల్ల లభిస్తుంది'' అని చాలా ఆవేశంగా ఉపన్యాసం ఇస్తూ మధ్యమధ్య ఆర్ద్రమైన హృదయంలోనుండి కారిన కన్నీళ్ళు కర్చీఫ్‌తో అద్దుకుంది అరుంధతి. చప్పట్లతో హోలు దద్దరిల్లిపోతుందని అనుకుంది. కానీ స్టేజీ మీద వున్న ఆ నలుగురు పెద్దమనుషులవి తప్ప చప్పట్ల శబ్దం అంతగా వినిపించలేదు. ఆ తరువాత బహుమతి ప్రదానం ప్రారంభమయింది. వివిధ రంగాలలో, కళలలో నిపుణులైన వికలాంగులైన బాలురు బాలికలు చూపిన ప్రతిభ, శక్తి సామర్థ్యాలు చూసి సభికులు ఆశ్చర్య సంభ్రమాలలో తేలిపోయారు. ఆ కాసేపూ వాళ్ళు వికలాంగులన్న విషయాన్ని మర్చిపోయారు అందరూ.

బాల్యంలోనే 'పోలియో'కు గురియైన భారతి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో 34 బంగారు పతకాలు, 14 వెండి పతకాలు గెలుచుకుంది. ప్రపంచ వికలాంగుల క్రీడలలో మూడు స్వర్ణ పతకాలను గెలుచుకున్న ఆ క్రీడాకారిణికి ఆ సభలో సన్మానం జరిగింది.

అందరికళ్ళూ ఆనందంతో చమర్చాయి.

## విజృంభిస్తున్న నితీష్ భరద్వాజ్

టీ.వీ. మహాభారత్ ద్వారా ఇమేజ్ పెంచుకున్న అగ్రగణ్యులలో ఒకడైన నితీష్ చుట్టూ సినిమా నిర్మాతలు తిరగడం చూస్తుంటే సినీ పరిశ్రమలో కూడా తన విశ్వరూపం చూపెడతాడేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్ళగా గోవిందాతో సినిమాలు తీసి విసుగెత్తిన నిర్మాతలు ఇప్పుడు నితీష్ అంటే ఇంట్రెస్ట్ చూపెడుతున్నారు. ప్రముఖ నిర్మాత 'తాండల్' నిర్మించే చిత్రంలో జయప్రద సరసన, కె.విశ్వనాథ్ నిర్మించే సంగీత భరిత చిత్రంలో మాధురీ దీక్షిత్‌తోను, ప్రముఖ దర్శకుడు శివ్‌కుమార్ నిర్మించే చిత్రంలో మీనాక్షి శేషాద్రి సరసన వరుసగా బుక్ అయ్యాడు! ఇంకా మరికొన్ని సంస్థలకు కూడా డేట్స్ ఇచ్చినట్టు నితీష్ చెబుతున్నాడు. బుల్లితెర ద్వారా పెద్ద తెరకు ఎదిగి మంచి గుర్తింపు తెచ్చుకున్న చాలా కొద్దిమందిలో ఇతనూ చేరతాడేమో వేచి చూడాల్సిందే. — భార్గవి



'శభాష్' అన్నట్టు ఆమె వంక మెచ్చుకోలుగా చూసారు.

చదువుల సరస్వతి, గాన కోకిల, నటి, కవయిత్రి అయిన 'దీపిక'కు అన్నిట్లో ప్రథమ బహుమతే. వక్తృత్వ పోటీలో, పాటల పోటీలో, వ్యాసరచన పోటీలో ఎన్నో బహుమతుల్ని సంపాదించింది.

అంధురాలైన దీపిక 'స్టేజీ' మీదికి వచ్చి బహుమతులు తీసుకుని స్కూలు ప్రిన్సిపాల్ చెవిలో ఏదో చెప్పింది. ప్రిన్సిపాల్ లేచి మైకు ముందుకు వచ్చారు.

'ఇన్ని బహుమతులు గెల్చుకున్న 'మిస్ దీపిక' మీతో నాలుగు మాటలు మాట్లాడి తన ఆనందాన్ని మీతో పంచుకోవాలని కుతూహల పడుతున్నది' అని ఎనౌన్స్ చేసారు.

'దీపిక ఏం మాట్లాడుతుంది?' అని అందరూ ఆశ్చర్యంగా, ఆసక్తిగా చూస్తూండిపోయారు.

''సభికులకు నమస్కారం!

ఇన్ని బహుమతులు గెలుచుకున్నందుకు నాకు చాలా ఆనందంగా, గర్వంగా వుంది. నిజమే. కానీ మీరనుకున్నట్టు నా ఆనందాన్ని మీతో పంచుకోవాలని మీ ముందుకు రాలేదు. బాధతో, అవమానంతో దహించుకుపోతున్న నా మనసును మీ ముందు విప్పి హృదయం చల్లబర్చుకోవాలని వచ్చాను.

మేము వికలాంగులమే. కానీ శరీరంలో ఒక్క అంగం వికలమైనంత మాత్రాన మేమేదో నిర్భాగ్యులమని, ఎందుకూ కొరగాని వారమని, మా జీవితాలు వ్యర్థమని అర్థాలొచ్చే వ్యాఖ్యానాలు చేసి ఉపన్యాసాలు చెప్పి మాలో ఆత్మన్యూనతను కలిగించే ప్రయత్నం చేయకండి. భవిష్యత్తును భయంకరంగా మా ముందు నిలబెట్టి మాలోని శక్తి సామర్థ్యాలను, ఆత్మ స్థైర్యాన్ని అడుగంటేలా చేయకండి. అంగ వైకల్యంగల నేను ఈ లోకాన్ని కోరేదొక్కటే. మా మీద అనవసరంగా మీరు జాలిపడకండి. దయచూపించకండి. మా కోసం మీ కన్నీటిని ఖర్చుపెట్టకండి. మాకు మిఠాయిలు, పండ్లు పంచిపెట్టే బదులు మీరు అందరిలాంటి మనుషులే. మీలో ఏ లోపం లేదు. మీరు తలుచుకుంటే ఎంతటి ఘనకార్యాలైనా చేయగలరు' అని చెప్పి మా శక్తి సామర్థ్యాలకు మమ్మల్ని వదిలేయండి. 'సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అన్నారు. కానీ నేను కాదంటాను. 'సర్వేంద్రియానాం హృదయం ప్రధానం' అని నేను కొత్త సూక్తి చెబుతున్నాను. బ్రైలీ స్క్రిప్టు ద్వారా ఈ లోకాన్ని చదవ గలుగుతున్నాను. నాలో నాకు కనిపించని లోపాన్ని మీరు వెదికి వెలికి తీసి నన్నో అసమర్థురాలిగా చిత్రించకండి. ఇది నా ఒక్కదాని మాటలు కావు. నాలాటి ఎందరో వికలాంగుల హృదయాలలో దాగివున్న మూగ వేదనలు. దయచేసి అర్థం చేసుకుని ఆదరిస్తారని, మమ్మల్ని మీలో ఒకరుగా చేర్చుకుంటారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను'' అంది దీపిక.

హోలు కరతాళ ధ్వనులతో మారుమ్రోగింది.

కళ్ళు లేని ఆ అంధురాలి మాటలు అక్కడ కళ్ళున్న ఎందరో అంధుల కళ్ళు తెరిపించాయి. ఎవరు గుడ్డివారన్న ఆలోచన అందరి మనసుల్లో మెదిలింది.